# మోసపోతే గోస పడతాం

- బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మి మోసపోవద్దు
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డితోనే దుబ్బాక అభివృద్ధి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత



శిలాజీనగర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత

దుబ్బాక, నవంబర్ 24: కులమతలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత అన్నారు. మారుమూల తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు పాలనాధికారం కల్పించి సముచిత గౌరవం కల్పించిన నాయకుడు మన సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. శుక్రవారం దుబ్బాక మండలం వెంకటగిరితండా, శిలాజీనగర్, గంభీర్‌పూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వెంకటగిరి తండాలో గిరిజన మహిళలు మంజులతతో కలిసి లంబాడీ నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంజులత మాట్లాడుతూ.. ప్రభాకర్‌రెడ్డిని రెండు సార్లు ఎంపీగా ఢిల్లీకి పంపారని, అదే ప్రేమాభిమానాలతో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు మూడేండ్లలో ఒక్క పైసా పని చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీశ్‌రెడ్డి, సర్పంచ్‌లు పెంటవ్వాబాలకిషన్, శ్రీనివాస్, భాస్కర్, ఎంపీటీసీ మాధవి, బీఆర్‌ఎస్ నాయకులు బనాల శ్రీనివాస్, భీమాసేనా, పరశురాములు, మహిపాల్‌రెడ్డి, రామచంద్రం ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి

దుబ్బాక టౌన్, నవంబర్ 24: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంటి పార్టీ బీఆర్‌ఎస్‌ను గెలిపించుకొని మూడోసారి ముఖ్యమంత్రిగా గెలవబోతున్న కేసీఆర్‌కు మరింత బలాన్ని అందించాలని బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట, ధర్మాజీపేట, చేర్వాపూర్ వార్డుల్లో చైర్‌పర్సన్ గన్నె వనితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజశ్రీకాంత్, స్వామి, కనకయ్య, బాలకృష్ణ, మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సిద్దిరాములు, జిల్లా యువజన విభాగం నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వంశీ, నాయకులు ఎర్రగుంట ప్రసాద్, శ్రీరాం రవీందర్, గుండబోయిన వెంకటేశ్వర్, శ్రీశైలం, ధాత్రిక భాగ్యలక్ష్మి, బాలకృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



లచ్చపేటలో బీఆర్‌ఎస్ ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు

## ఇంటింటికీ గులాబీ దండు



మిరుదొడ్డిలో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 24: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమని మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గొల్ల రాములు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సిద్దాల సత్తయ్య, వార్డు సభ్యుడు మద్దెల చంద్రం, పార్టీ నాయకుడు సత్తు బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి టౌన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గొట్టం ఎల్లం, వన్మ రాజయ్య, మద్దెల ప్రశాంత్ ఉన్నారు.

## పుస్తెమట్టెలు అందజేత

రాయపోల్, నవంబర్ 24: మండలంలోని రామారం గ్రామానికి చెందిన లకుమొల బూదయ్య, లచ్చవ్వల కుమార్తె వివాహానికి ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ చెరుకు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తెమట్టెలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వంజరి సరోజనాహన్మంత్, మాజీ సర్పంచ్ మారగోని మహేశ్‌గౌడ్, నాయకులు వంజరి సురేశ్, సిలివెరి స్వామి, మంద మహేశ్, స్వామి పాల్గొన్నారు.



రాయపోల్‌లో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్‌చార్జి దండో శివరాజ్ మాదిగ**

రాయపోల్, నవంబర్ 24: మాదిగలు బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మొద్దని, మాదిగల ఆత్మగౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టిన మంద కృష్ణ తీసుకున్న నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్‌చార్జి దండో శివరాజ్ మాదిగ ఆరోపించారు. శుక్రవారం ఆయన రాయపోల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ అవసరాల కోసం మాదిగలను బీజేపీ వాడుకుంటున్నదన్నారు. స్వార్థ, వ్యక్తిగత రాజకీయాలు, అవసరాల కోసం తెలంగాణ మాదిగ జాతిని మంద కృష్ణ బీజేపీకి తాకట్టు పెట్టరని ఆరోపించారు. మాదిగలు బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేయొద్దని, బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శి బాలిగారి కృష్ణ, మండల శాఖ అధ్యక్షులు గుండారం ఎల్లం, మండల నాయకులు మాచిన్‌పల్లి రాజు, ఇస్తారి, కరుణాకర్, నరేశ్, బొడ్డు నర్సింలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్

దుబ్బాక, నవంబర్ 24: దుబ్బాకలో బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని చిన్ననిజాంపేట, చౌదర్‌పల్లి గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, సర్పంచ్‌లు రచనాకైలాశ్, కుమ్మరెంకు కుమార్, తదితరులున్నారు.



బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా



లింగంపేటలో మాట్లాడుతున్న కొత్త పృథ్వీరెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

**మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్**

తొగుట, నవంబరు 24: ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ అన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం మండలంలోని లింగంపేట, కాస్గల్, తుక్కాపూర్, ఎల్లారెడ్డిపేట, వడ్డెర కాలనీ, పెద్ద మాసాన్‌పల్లిలో ఎంపీ తనయుడు పృథ్వీరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి క్యాన్సర్ బారిన పడితే సీఎం కేసీఆర్ రాజకీయాలకు అతీతంగా ముత్తన్న నేనున్నా అని రూ.1.70 కోట్లతో వైద్యం అందించారని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్‌ను వీడిన ముత్యంరెడ్డి ఆయన చివరి శ్వాస వరకు బీఆర్‌ఎస్‌లోనే ఉన్నారన్నారు. ఆయన తనయుడు శ్రీనివాస్‌రెడ్డి మాత్రం డోఖా చేశాడని ఆరోపించారు. చందాలతో తొగుటలో నిర్మించిన కిసాన్ భవన్‌ను బిర్యాని భవన్, కాంగ్రెస్ భవన్‌గా మార్చారన్నారు. బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక ప్రజలను మోసం చేశాడన్నారు.

### మంచి వ్యక్తిని అంతం చేయాలని చూస్తారా..

రాజకీయాల్లోకి రాకముందే కొత్త ప్రభాకర్‌రెడ్డి ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించామని కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకరవర్మ, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, కోఆప్షన్ సభ్యుడు ఎండీ కలీమొద్దీన్, సర్పంచ్‌లు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, మంగ రేణుకానర్సింహులు, మెట్టు వరలక్ష్మి స్వామి, ఎంపీటీసీ వెల్పుల స్వామి, మాష్టి సుమలతాకనకయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు అబీద్ హుస్సేన్, ముడికె కనకయ్య, చెరుకు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, బోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాస్గల్‌లో బీఆర్‌ఎస్ ప్రచారానికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు, గ్రామస్తులు

## సంక్షేమ బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



దుబ్బాకలో బొట్టు పెట్టి ఓట్లు అడుగుతున్న చైర్‌పర్సన్ వనిత

దుబ్బాక టౌన్, నవంబర్ 24: బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కండ్లనిండా చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, మున్సిపల్ శాఖ ఎన్నికల ఇన్‌చార్జి గుండు భూపేశ్, కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత, గోనెపల్లి దేవలక్ష్మీసంజీవరెడ్డి, లొంక రాజవ్వాలచ్చయ్య అభ్యర్థించారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని వార్డులతో పాటు చెల్లాపూర్ వార్డుల్లో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చైర్‌పర్సన్ వనిత ప్రతి ఇంటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. దుబ్బాకలో 26న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఇంటింటి ప్రచారంలో నాయకులు ఆకుల దేవేందర్, గోనె మధు, గడ్డం భగవాన్, రమణ, పండు, రేపాక పుష్ప, రాజేశ్వరి, దుబ్బయ్య, భాను, రామరాజు పాల్గొన్నారు. పట్టణంలో నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలంటూ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. దుంపలపల్లి వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకురాలు కత్తి కార్తీక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.